# కథాకేళి

మై డియరెస్ట్ లక్ష్మి,

'ఏమిటిది మోహన్ నించి వుత్తరం వచ్చింది' అని ఆశ్చర్య పోతున్నావా?

నిజమే. వారం క్రితం మనిద్దరి మధ్య ఆ తీవ్రమైన ఘర్షణ జరిగాక ఈ రోజు దాకా దాన్ని గురించే ఆలోచిస్తున్నాను. 'ఐయాం వెరీ సారీ' అని తెలియచేయడానికి ఈ లెటర్ రాస్తున్నాను.

కొచ్చింది. 'ప్రేమ ప్రేమే, పెళ్లి పెళ్లే అని పెళ్లిళ్ల కట్నంతో ముడిపడి వున్నాయి' అని వాదించాను. అప్పటికీ నువ్వు ఎంతో నిగ్రహంతో ఈ డెలికేట్ సమస్యని చెప్పావు. కాని నేనే రెచ్చిపోయాను. నిన్నెంతలేసి మాటలన్నాను? 'కట్నం ఇవ్వలేక ప్రేమ వల వేసిన వ్యభిచారిని' లాంటి మాటలన్నందుకు నా కెంతో బాధగా వుంది. నిజానికి నువ్వు ఎంతో

చెల్లెలితో మాట్లాడాను. వాళ్లు నన్ను తిట్టారు. వివేకవంతుడిలా ఆలోచించమన్నారు. వాళ్ల ఆశలు, ఆశయాలకి తగ్గట్టుగా 'ఆ విష్ణుభట్ల వారమ్మాయినే చేసుకో' అన్నారు.

కాని నా ప్రియమైన లక్ష్మి. నాకు కావలసింది నన్ను ప్రేమించే నీలాంటి అపురూప దేవత తప్ప కోరినంత కట్నం తెచ్చే భట్నవిల్లి సంబంధాలు, బఫే డిన్నర్లు కాదు. ఐ లవ్ యూ లక్ష్మి. ఐ

చిరునవ్వుతో వచ్చేలా చేసే పూచీ నాది. అంటే వారి అంగీకారం కూడా వున్నట్లుగానే భావించు. వెంటనే మీ నాన్నగారికి నా అంగీకారం తెలియజేసి ముహూర్తం నిర్ణయించమను. అది ఎంత త్వరగా కుదిరితే నా ప్రాణానికి అంత హాయి. నువు కానీ మీ నాన్నగారు కానీ ఈ విషయంలో మనసు మార్చుకోలేరన్న నమ్మకంతో ఈ ఉత్తరం రాస్తున్నాను. వెంటనే నాకు జవాబు రాయవూ? నీ సమాధానం కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తుంటాను. కాళ్లకి పారాణితో, మధుపర్కాలతో, ఎర్రగా గోరింట పూసిన అరచేతుల్లో పచ్చటి నారికేళ ఫలంతో నువు నా ఇంట్లోకి కుడి కాలు




మన మధ్య పెళ్లి విషయంలో ఆ పోట్లాట జరిగిన రోజు నించి ఇంత దాకా కంటికి నిద్ర, కడుపుకి తిండి లేదంటే నమ్ము. అది పూర్తిగా నా తప్పని మనస్ఫూర్తిగా ఒప్పుకుంటున్నాను.

నిజమే. నాకు వచ్చే కట్నంలో నా చెల్లెలి పెళ్లి చేయాలి అన్న కోరిక నాకుండేది. మీ నాన్నగారు నాకు కోరినంత కట్నం ఇచ్చే స్థితిలో లేరు. నా చెల్లెలి పెళ్లి కుదిరింది. నీ నించి కట్నం వస్తుందన్న ఆశతో తాంబూలాలు కూడా పుచ్చుకున్నాం. తీరా నువ్వు 'మా నాన్న పాతిక వేలివ్వలేరు. అసలు పెళ్లి ఖర్చులు తప్ప ఒక్క పైసా పెట్టలేరు' అంటే నాకు చిర్రెత్తు

గుణవంతురాలివి, సౌజన్య మూర్తివి. ఆ క్షణంలో నాకేమయిందో, ఎందుకలా అసహ్యంగా, చదువుకోని వాడిలా, కల్చర్‌లెస్ బ్రూట్‌లా వాగానో నా కర్థం కావడం లేదు. నన్నేదో దయ్యం ఆవహించి వుండి వుంటుందనిపిస్తోంది ఇప్పు డాలోచిస్తుంటే.

సంవత్సరంగా నా మీద నువు పెంచుకున్న ప్రేమ, ఆ ఒక్క అయిదు నిమిషాల ఘర్షణతో ఆవిరై పోయిందేమోనన్న భయం నన్ను నిద్ర పోనివ్వడం లేదు. మా పేరెంట్స్‌తో,

స్టిల్ లవ్ యూ. నాకు నీవు కావాలి. నా జీవితాంతం నువు నా పక్కన నా అర్ధాంగిగా, నా ఇల్లాలిగా కావాలి అని నా మది తపిస్తోంది. అలా జరగకపోతే అది శపిస్తుంది.

అందుకే నా దేవతకి పాదాభివందనం చేస్తూ ఈ లేఖని రాస్తున్నాను. లక్ష్మి డార్లింగ్. కట్నంతో పని లేదు. నువు వారం క్రితం చెప్పిన షరతుల ప్రకారమే కేవలం పెళ్లి ఖర్చుతో మన పెళ్లిని మీ నాన్నగారు జరిపిస్తే చాలు. ఈ మన పెళ్లికి మా అమ్మా, నాన్నలు, చెల్లాయి

పెట్టే మధుర క్షణం కోసం ఎదురు చూస్తున్నాను.

ఈ ఉత్తరం మిస్ కాకూడదని, నీకు రిజిస్టర్డ్ పోస్టులో పంపుతున్నాను. నీ జవాబు కోసం తహతహలాడే మనసుతో ఎదురు చూస్తుంటాను.

జరిగిన దానికి నన్ను క్షమించు.

నీవు నా భార్య కావాలనుకునే

నీ

మధుమోహన్

పి.ఎస్: నీకు మహారాష్ట్ర స్టేట్ లాటరీలో పది లక్షల రూపాయిలు ఫస్ట్ ప్రయిజ్ వచ్చిందని పేపర్లో నీ ఫోటోతో సహా వేశారు.

కంగ్రాచ్యులేషన్స్ డార్లింగ్ *

మల్లాది వెంకటకృష్ణమూర్తి